# అస్తి - నాస్తి

పవని నిర్మల ప్రభావతి

డ్రెస్సింగ్ టేబిల్‌ముందు నిల్చుని, క్రాఫ్ దువ్వుకుంటున్న నాస్తిక్‌రావు, ...లో కనిపిస్తున్న కౌముది ప్రతిబింబంకేసి ...గాస్తూ అన్నాడు "మనం రేపు తిరపతి ...ళ్ళబో తున్నాం!"

అతగాడి వెనకాలే నిల్చుని బేబీకి డ్రెస్ తొడుగుతున్న కౌముది, అదిరిపడి ...చి... "ఏమిటి మీరంటున్నది?" అంది కను...మలు ముడుస్తూ.

నాస్తిక్‌రావు నవ్వాడు "నే నే ...య్ అంటున్నది, వింటున్నది నువ్వే! ... మన బేబీ, నువ్వు రేపు తిరపతి వెళ్ళబో...న్నాం! సాయంత్రం నేను కాలేజీనుంచి వ...సరికి వారంరోజుల ట్రిప్‌కు అన్నీ రెడీ చే... పెట్టు! వీలైతే అటునుంచటు మెడ్రాస్ ...డా వెళ్ళొద్దాం!" అన్నాడు.

"మనం .... మనం .... తిరపతె...మకూ? మీరు నాకోసం త్యాగం చేస్తున్నారా ...లేక మీ సిద్ధాంతాలనుంచి జారిపోతున్నారా" అంది కౌముది గాభరాగా, జాలిగా భర్తవేష...గాస్తూ. బేబీ వరండాలోకి వెళ్ళిపోయింది ...డుకో డానికి. నాస్తిక్‌రావ్ పకపకా ...వ్వుతూ కౌముది భుజాలచుట్టూరా చేతులు ...సాడు. "మైడియర్ కౌముదీ! సెంటి...ంట్స్‌కీ వాకూచాలాదూరం. మా కోలెక్చరర్ ఒకడు .... అభినవ భీష్మాచార్యుడులే .... ...సుకోక చేసుకోక పెళ్ళిచేసుకుంటున్నాడు. తి...పతిలో పెళ్ళట! మనం రాకపోతే ఉరిపో...కుంటా నంటున్నాడు.... అందుకని.... చాలా ...ళ్ళుగా చంద్రగిరికోట వగైరా చూడాలనుకొం...న్నాం కదా! ఎలాగూ వాడే స్పెషల్‌బస్ ...ర్పాటు చేస్తున్నాడు మాకాలేజీ స్టాఫ్‌కో ...ం ... అందరూ వస్తున్నారు సరదాగా! సా...ంత్రం సర్దిపెట్టేయ్! ఎటొచ్చీ, ఆరు సూట్...సులూ, మూడు జిప్‌బాగ్‌లూ, రెండుహోల్డా...ల్...." నాస్తిక్ మాటలకు అడ్డొస్తూ ...వ్వింది కౌముది "అబ్బే అన్నెందుకూ? ...బట్టల్తో బిస్పెక్కేద్దాం సింపుల్‌గా!" నా...క్‌రావు నవ్వుతూ వరండాలోకి వచ్చాడు. ...బీకి ఈ రోజు కాన్వెంటుకు శెలవు.... స్కూ...ర్‌స్టార్ట్ చేశాడు. ఆరేళ్ళ బేబీ పరుగెత్తుకుంటు వరండా మెట్లవద్దకు వచ్చింది. డార్క్‌బ్లూ గౌను, కాళ్ళకు అదేరంగు బూట్లు, రింగుల జుట్టు చక్కగా కత్తిరించి, రబ్బరుబొమ్మలావుంద నిపించింది నాస్తిక్‌రావుకు బేబీని చూస్తుంటే! "నాన్నగారూ! నేనూ ఎక్కనా?" అంది.

"నీకీరోజు కాన్వెంటుకు శెలవుకదు చిట్టీ! రేపు పిల్చికెళతాగా? పోనీ ఇలాకూర్చో! గేటు వరకూ తీసుకెళతాను. అక్కడ దిగుదువు గానీ!" అంటూనే బేబీ బుగ్గలు సుతారంగా ముద్దెట్టుకుని, స్కూటర్‌మీద కూర్చోబెట్టు కుని గేటువరకూ వెళ్ళాడు. అక్కడ స్కూటర్ ఆపి బేబీని దింపాడు. "టాటా!" అంది బేబీ నవ్వుతూ.... "టాటా" అంటూనే కూలింగ్ గ్లాసెస్ మరోసారి సరిచూసుకొని రంయిన స్కూటర్ స్టార్ట్‌చేసి వెళ్ళి పోయాడు నాస్తిక్‌రావు. వరండాలోంచి ఇదంతా చూస్తున్న కౌముది నిట్టూర్చింది. "బేబీ అంటే.... ప్రాణం నాస్తిక్‌కు!" అంది ఆమె హృదయం.... మరి బాబు?... నాస్తిక్ లానే చిక్కటి ముఖం. రింగుల క్రాపు.... చిన్నినోరు. మంచికళ్ళు.... బాబు బొమ్మై పోయాడు .... కౌముది హృదయం తొలచి నట్లయింది ... ఆ గతాన్ని అక్కడే నొక్కి పెట్టి గబగబా లోపలికి నడిచింది. రేపే ప్రయాణం అంటే చాలా సర్దుకోవాలి! నాస్తిక్ రావుదంతా హడావుడే! ప్రతి ప్రయాణమూ యింతే! గంటలముందు నోటీస్ యిస్తాడు. ఈతిరపతి ప్రయాణం ఏదో అసహజంగానూ, భర్త ఓడిపోతున్నట్లుగానూ అనిపించి బాధ గానూ వుంది! తరచూ తనీమధ్య "తిరపతికో శ్రీశైలానికో వెళ్ళొద్దాం.... కాస్త మార్పుగా వుంటుంది!" అని నసుగుతోంది.... "ఆల్ రైట్! అలాగే వెళదాం! నామీద ప్రేమకొద్దీ నాకు ఏ విషయంలోనూ అడ్డుచెప్పని నీ విష యంలో ప్రతిదీ నేనెందుక్కాదనాలి!" అనే స్తున్నాడు! ఆమాట అతగాడు అనగానే.... తనకు బాధనిపిస్తుంది.... జరిగిన ట్రాజెడీ కాధారంగా తనాతని దృఢమైన మనస్సుని కొద్దికొద్దిగా దిగజారుస్తోందేమోనని.... తర్వాత "ఎప్పుడు వెళదామంటావ్ కౌముదీ" అని అతగాడు అడగ్గానే "చూద్దాం లెండి! మొన్ననేగదా బేబీకిండర్ గార్టెన్ స్కూలు నుంచి, అప్పర్ కేజీకివచ్చింది! అప్పుడే శెలవు పెట్టడం ఎందుకూ అని మాటతప్పించేస్తోంది. ఇప్పుడు నిజంగానే ఎవడో "భీష్ముడి" పెళ్ళి! అయితే ఆ అవకాశాన్ని తనకోసం మల్చు కున్నాడల్లేవుంది నాస్తిక్‌రావు!

గాడ్రేజ్ బీరువా తీసింది బట్టలు సూట్ కేసులో సర్దటానికని.... ఫోటో ఆల్బంమీద పడింది దృష్టి.... పదేళ్ళక్రితం.... తమ పెళ్ళి నాటి ఫోటోలు .... జీవితంలో సర్వ అస హ్యంగా, భయంకరంగా మనుషులుఫోటోల్లో దిగేదెప్పుడని ఎవరేనా అడిగితే "పెళ్ళప్పటి ఫోటోల్లో ...." అని నిస్సందేహంగా చెప్ప వచ్చు.... స్నేహితులు, బంధువులుచేసే హడా వుడి, ఏదో వింత భయం.... రేగిపోయిన జుట్టూ, నలిగిపోయిన బట్టలు.... స్మయిల్ స్మయిల్ అంటూ ఫోటోగ్రాఫర్ పెట్టే కంగారూ.... వెరసి ఫోటోలు మనవేనా? అని పించేట్లుంటాయి ... భయంకరంగా ... అయితే తనెంత భయంభయంగా పడిందో! నాస్తిక్ ఎంత అందంగా హుందాగావున్నాడు ఫోటోలో.... అతగాడి ఆత్మవిశ్వాసం, దృఢత్వం ఆ ఫోటోల్లోకూడా ప్రతిబింబిస్తు న్నాయి.... అసలుతన పెళ్ళి.... అదోతమాషా. కౌముది కళ్ళముందు గతం గిర్రున తిరగటం మొదలెట్టింది సినిమాలా!

* * *

"అబ్బాయి పేరు నాస్తిక్‌రావు .... చెప్ప రరు...." అన్నాడు మధ్యవర్తిగారైన రామ చంద్రంగారు. "అదేంపేరు! కాలేజీకుర్రాళ్ల

తగిలించిన నిక్‌నేమా?" అన్నారు కౌ
నాన్న శ్రీనివాసరావుగారు. తల్లి లలిత
ముఖంలోకూడా అదేప్రశ్న తొంగిచూసి
అక్కడే కుర్చీలో కూర్చొని ఓ యిం
నవల చదువుతున్న కౌముది కుతూహల
చూచింది.

"నిక్‌నేమ్ అంటే — ఎగతాళికి పె
పేరు కాదనుకోండి, ఆరాధనతో పెట్టినపే
ఆసలతగాడికీ ఆపేరే బావుందంటున్నా
కూడాను! అసలుపేరు నాగేశ్వరరావు.
గుళ్ళన్నా, దేవుళ్ళన్నా, బాబాజీల
స్వాములూ, అమ్మవార్లన్నా, పూజల
తగని ఒళ్ళుమంట అతగాడికి. చివరికి
క్కాబోయే భార్యకు దేవుడిపేరున్నా ఒ
కోనని శపథం పట్టేశాడట! లోగా చ
సంబంధాలు చూశారు వాళ్ళనాన్న గ
ఱ్రావుగారూ. తల్లి శ్రీలక్షమ్మగార్లు!
పిల్లపేరు వరలక్ష్మీ, జయలక్ష్మీ, వెం
సుబ్బలక్ష్మీ....ఇలా వుండటంతో ససే
వద్దన్నాడు. చివరగా....రెణ్నెళ్ళక్రితం
సంబంధానికీ నేనే మధ్యవర్తిగా వున్నా
ఆ అమ్మాయిపేరు "మహతి" నేనూ నా
రావూ, గోపాలరావుగారూ, శ్రీలక్ష
గారూ పిల్లచూపులకు వెళ్ళాం. కాఫీలు,
హారాలు అయ్యాయి. "మీ అమ్మాయి
మావాడికి నచ్చింది" అన్నారు గోపాల్ర
గారు యథాలాపంగా నవ్వుతూ. ఆ అమ్మా
నాన్నసుబ్బారావు ఊరుకుంటేపోయుండేది
సంబంధం కుదిరి పోయేది..." ర
చంద్రంగారు చెప్పటం ఆపారు ఓ నిము
కౌముదికీకథ చాలా తమాషాగా వుం
సస్పెన్స్ భరించలేనట్లు అరిచింది. "
న్నారు?" అని! రామచంద్రంగారు నవ్వా
కౌముది గతుక్కుమంది. తను మరీ
బడ్డట్లుందా? అని! అమ్మనాన్నల కేసిచూసి
వాళ్ళిద్దరూ కుతూహలంగా అప్రశ్నే వేశా
"హమ్మయ్య? మా ఇంట్లో నాక్కావాల్సిన
స్వేచ్ఛ ఇచ్చారు అమ్మానాన్న!" అనుకు
లోలోపల. రామచంద్రంగారు అందుకున్నా
"మా అమ్మాయికసలు "కచ్ఛపి" అనికొ
పేరు పెడదామనుకొన్నాను నేను అప్పు
'నేనే చాలా ఫార్వర్డ్'గా వుండే వాణ్ణు
కోండి....నాకు కొత్తపేర్లు, కొత్తపద్ధతి
అంటే చాలాయిష్టం" అన్నాడు సుబ్బారా

నాస్తిక్‌రావు మెప్పుదలగా చూశాడు
గారివేపు. "మరి కచ్ఛపి....ఇంకా కొ
పేరాయె! ఆడతాబేలు అని అర్థంక..."
అన్నాడు నవ్వుతూ. "అర్థం చూడక...తే
అందమైన పేరుకూడాను!" అని కూడా
అన్నాడు. అంతటితో వూరుకున్నా పో...ది
సుబ్బారావు. "ఊహూ(!....గొప్పగా..."
అమాటే మా బావమరిది నన్ను ఆట...ం
చాడు. 'ఆడతాబేలు' అంటారుబావా! ...
సరస్వతీదేవి 'వీణ'పేరు 'కచ్ఛపి'రా! అ...
వినిపించుకోలేదు. వీణంటే నాకిష్టం....
'మహతి' అని పెట్టేశాను!" అన్నాడు....
"చక్కటిపేరు!" అన్నారు గోపాల్రావు...రు
నవ్వుతూ.

"సామాన్యమైన వీణకాదండీ! నార...డి
వీణపేరు 'మహతి!' ప్రహ్లాద, నారద ...రా
శర....అంటూ భక్తులలో రెండవవాడు నార
దుడంటారు పెద్దలు...." సుబ్బారావు...గారి
మాటలింకా పూర్తికానేలేదు. నాస్తిక్...వు
చివాలున లేచి స్కూటర్ స్టార్ట్‌చేసుకు ...ళ్ళి
పోయాడు. నే మొత్తుకున్నాను త...త
సుబ్బారావుతో 'మహతికి' భాష్యం. ...,
తాత్పర్యం ఎవరుచెప్పమన్నారయ్యాస్వా..."
అని. కుర్రాడికి దేవుళ్ళన్నా, దేవుడికి సంబం
ధించిన పేర్లన్నా అంత ఎలర్జీ అన్నమాట.
కాలేజీలోనూ నాస్తికత గురించి లెక్చర్లి
స్తూంటాడట.....చాలా మందికి ఆ వాదం
నచ్చుతుందట, అంచేత గొప్పగా "మాస్టారూ
మీపేరు నాగేశ్వరరావంటే బాగోలేదండీ!
మేం ముద్దుగా నాస్తిక్ రావ్ అంటాం!"
అన్నారుట కుర్రాళ్ళు....కుర్రలెక్చర్లు....ఆ
పేరే స్థిరపడింది మరి!" రామచంద్రం
ఆపాడు. శ్రోతలు ముగ్గురూ ప్రతిమల్లా
కూర్చుండిపోయారు! "కాబట్టి సాయంత్రం
మీ ఇంటికి మన కౌముదిని చూడ్డానికి వస్తారు
వాళ్ళు ముగ్గురూ, వెంట నేనూను! ఆపైన
మీ ఇష్టం" అని ముగించేడు రామచంద్రం
గారు.

కౌముది నాన్న శ్రీనివాసరావుగారు
నవ్వారు. "మరేం భయంలేదయ్యా రామ
చంద్రం! ఈ నాస్తిక్‌రావు మా అమ్మాయిని
ఒప్పుకున్నా ఒప్పుకోక పోయినా మేందిగులు
పడం! కారణం మా అమ్మాయికి డిగ్రీ
వుంది. జాబ్‌వుంది పెళ్ళికోసం బెంగలేదు.
అయితే యిలాంటి కుర్రాడే కావాలని నాకూ
మా లలితకూ కోరికగావుండేది! నువ్వుచెప్పి
దాన్నిబట్టి కుర్రాడిలో 'పర్ఫెక్షన్' వుంది.
మోసంలేదు. కపటంలేదు, అతని వాదం
నాస్తికత అయితేనేం, ఆస్తికత అయితేనేం
తను నమ్మింది ఆచరించేరకం మనస్తత్వం.
పోతే మాయింట్లో, మాకు వెన్నెలలాంటిది
మా కౌముది! అమాటే అనుకున్నాం. ఆ
పేరేపెట్టుకున్నాం! కౌముది....వెన్నెల అంతే!
ఇక నాకూ! నా భార్య లలితకూ "సహజ
మార్గం" ఇష్టం! అదే అనుసరిస్తాం! "సహజ
మార్గానికి" పూజలు, పునస్కారాలూ, లాటి
ఏ "కర్మకాండ" అవసరంలేదు. సింపుల్
"మెడిటేషన్" దాని మార్గం! "కాన్‌సన్
ట్రేషన్" ఆస్తికతలో చెప్పే మార్గం! అంటే
సర్వేంద్రియాలనూ బలవంతంగా నిరోధించి
ఓ అవ్యక్త లేదా వ్యక్త రూపంమీద మన
సును కేంద్రీకరింపజేయాలి "కాన్‌సన్
ట్రేషన్" అంటే! "సహజ మార్గం" అలా
చెప్పదు. "మెడిటేషన్"లో వూరికే మనసు
ప్రశాంతంగా వుంచుకుని—ఓ నిర్దేశించిన
టైంలో ధ్యానిస్తూ కూర్చోవటమే మనపని!
ఆ టైంలో వచ్చే పోయే ఆలోచనలు రానీ-
పోనీ-అవి "అన్‌వాంటింగ్ గెస్ట్స్" లాటివి!
పట్టించుకోకూడదు. అదే టైంలో ప్రసార
మయ్యే స్పిరిట్....ఏమిటది? షహజాన్‌పూర్
శ్రీ రామచంద్రజీ మహరాజ్...."


కౌముదికి నవ్వొచ్చింది ఫక్కున.
"నాన్నకు సందు దొరికితే చాలు...." సహజ
మార్గం గురించి ఎత్తుకుంటారు. ఎదుటి
వాళ్ళని "సహజ మార్గం"లోకి లాగేవరకూ
తోముతారు మామయ్యా!" అంది నవ్వుతూ.
లలితమ్మకూడా నవ్వుతూ "ఈయనగారి కిదో
పిచ్చి-మరా కుర్రాడికి నాస్తికత పిచ్చి! మరి
కొందరికి పూజల...:ఆస్తికత పిచ్చి....
ప్రపంచంలో ఏదో ఓ వాదానికి కట్టుబడిన
వాళ్ళే నన్నయ్యా అందరూనూ! కుదిరితే ఈ
సంబంధమే కుదరాలి!" అంది.

* * *

శ్రీనివాసరావుగారివి కూడా అన్నీ
"సహజ మార్గాలే" కాబట్టి, పెళ్ళి చూపులు
ఏదో పెద్ద హడావుడిలాగాక, సింపుల్‌గా
ఏర్పాటుచేశారు. నాస్తిక్‌రావు కౌముదితో
ఏకాంతంగా పదిహేను నిముషాలు మాట్లా
డుతానంటే, ఆయనగారుగానీ లలితమ్మగారు
గానీ అభ్యంతరం చెప్పలేదు. ఫ్రీగా కౌముది
టిఫిన్ను, కాఫీలూ సర్వ్‌చేశాక, కౌముది,
నాస్తిక్‌రావూ, డాబా మీద ఆరుబయల్లో
కూర్చున్నారు. అక్కడకూడా జరీ బుటా
లున్న తెల్లని మాధవరం నేతచీర, తెల్ల

జాకెట్టులో కౌముది నిజంగా "వెన్నెల"లా వుందనిపించింది నాస్తిక్ రావుకు. కౌముది కూడా ఫ్రీగా మసలుతోంది. అనవసరంగా భయపడటాలూ, బిడియపడటాలూ లేకుండా!

"మీకు తెలుపంటే



చాలా ఇష్టంలా వుంది" అన్నాడు నాస్తిక్‌రావు నవ్వుతూ కౌముది డ్రెస్ కేసి చూస్తూ.

"తెలుపు స్వచ్ఛతకూ, సరళతకూ చిహ్నం! అదంటే ఇష్టంలేనివాళ్ళెవరుంటారు? థిక్ రెడ్. ప్యూర్ వైట్ నాకిష్టమైన ర లు!" అంది కౌముది నవ్వుతూ.

"సరే! మీ ఇంటి వాతావరణం, రూ, మీ పేరూ నాకు చాలా చాలా న యి. మరి నా పేరు.... మీకు తెలుసుగదా... స్తిక్ అంటున్నారంతా! ఆస్తికత అం ఎలర్జి! మా అమ్మగారినీ, నాన్నగారినీ చూశా వాళ్ళిద్దరూ పరమఆస్తికులు.... నాన్నగారు యం లేచి సంధ్యావందనం, నమకం, మకం, మంత్రపుష్పం .... గీతాపారాయణ ...ఒకటేమిటి .... సుమారు మూడుగ లసేపు పూజలుచేయంది పచ్చి మంచినీళ్ళు ట్టరు! మా అమ్మగారూ అంతే! మ ళగౌరి వ్రతాలు, శుక్రవారపు నోములు. ఒకటేమిటి ముక్కోటి దేవతలకూ అష్టోత్తరాలూ, సహస్రనామ స్తోత్రాలు చేస్తుంటుంది. బహుశా నాకు దేవుడంటే ఇంత ఎలర్జి రావటానికి కారణం అదే అయ్యుంటుంది! నాగుల చవితి రోజు ఒక్కపొద్దు వుండగా.... ఆరాత్రికి నన్ను ప్రసవించిందిట మా అమ్మ! చాలా కాలం పిల్లల్లేక నేనొక్కణ్ణే పుట్టాను! దాంతో "నాగేశ్వర రావు" అని పెట్టేశారు. ఏ శనివారమో పుట్టారనుకోండి "శనివెధవ రావు" అనేవారా?" ఉద్రేకంగా అన్నాడు నాస్తిక్‌రావు.

కౌముదిఫక్కున నవ్విందతగాడిమాటలకు.

"మీకూ నా పద్ధతులూ, నా అభిప్రాయాలూ, మా ఇంటి వాతావరణం నచ్చితేనే చెప్పండి లేకపోతే వద్దు. ఇద్దరం ఇష్టపడితేనే పెళ్ళి! లేకపోతే అదో విధమైన ఛీటింగ్ ఏమంటారు?"

నాస్తిక్‌రావులోని ఈసూటిదనంచాలా నచ్చింది కౌముదికి.

"మా అమ్మ, మా నాన్న, మాబామ్మ, మా బంధువులో ముప్పాతికమంది.... ఈ పూజలు అదైనా దేవుడితో ఏవోబేరాలను కుంటాను.... చేయటం చూచి చూచి .... నాలో ఓభావం వ్రేళ్ళుతన్నుకుపోయింది. నేను చచ్చే టైంలో నాక్కాస్త స్పృహ వున్నా "నాస్తికవాదం హేతువాదం సైంటిఫిక్ రీజన్స్...." అని పలవరించి మరీ చావాలని వుంది!"

కౌముది పకపకా నవ్వింది.

"మీకు నవ్వులాటగా వున్నాయా నా మాటలు? మీకూ పూజా పునస్కారాలపట్ల సెంటిమెంట్సు వుంటే ..."

"ఉంటే?" అంది కౌముది కొంటెగా....

నాస్తిక్ ఇబ్బందిగా చూశాడు.... "నా కోసం మీరు త్యాగం చేయమనటం...." ఏమీ తోచనివాడిలా ఆగిపోయాడు నాస్తిక్‌రావు.

"....అలా త్యాగం చేయమనడం అ
నుషం కాదా? హేతువాదం ప్రకా
చూచినా, ఎదుటివారిని మన ఇష్టానుసా
అణచటం, భార్య అన్న భావంతోనో, బి
అన్న నెపంతోనో కట్టడిచేయటం....మ
వత్వం ఎలా అవుతుంది?" కౌముది న
దాచుకుంటూ అడిగింది.

"ఎస్! యూ ఆర్ కరెక్ట్! నేను మిమ్మ
బానిసగా మార్చుకోను! అది అమానుష
మానవ హక్కులకే భంగకరం! మరేం
మంటారు? మన పెళ్ళి డ్రాప్‌చేసుకుందా
టారా?" అన్నాడు నాస్తిక్ ఆదుర్దా
కౌముదిని వదులుకోవటం ఏమాత్రం ఇష్ట
లేదతగాడికి.

కౌముది నవ్వింది వెన్నెల విరిసిన
"మాఅమ్మ, నాన్నగార్లది సహజమార్గం!
దేవుడు పూజ అంటూలేదు .... షహజ
పూర్, శ్రీరామచంద్రజీ, స్పిరిట్‌ను-ఎ
సిటీలో పంపుతుంటారనీ, "షర్టన్ టైం
మెడిటేషన్‌కు కూర్చుంటే, ఆస్పిరిట్
నేరుగా అందుకోవచ్చనీ....ఏదేదో చెబు
టాడు! వీళ్ళకి 'ప్రిసెప్టర్స్' వుంటారు కూడా
నాకాస్పిరిట్ ఏమిటో తెలీదు! ఇక ద
అందుకోవటమో, మానుకోవటమో
ప్రశ్నేలేదు! "నువ్వు నిష్కల్మషంగావు
నీ ఎదుటివారికి నిర్మలత పంచిపెట్టు!
కపటం చేరనివ్వకు! అదే సిద్ధాంతమైనా
సరే ఎదుటివారి సిద్ధాంతాన్ని గౌరవిం
కించపరచకు! నీ సిద్ధాంతమే గొప్ప
అహంకారం పెంచుకోకు!" అన్నదే
ఉద్దేశ్యం....గుళ్ళూ గోపురాలకూ వెళతా
అక్కడి అగరువత్తుల, హారతి క
రపు....కొబ్బరినీళ్ళు కలిసివచ్చే సువ
అదో గమ్మత్తుగా హాయిగా వుంటు
నాకు! శిల్పకళ చాలా నచ్చుతుంది....
మీకిష్టమైతే సరే. లేకుంటే మానేస్తాను
కోసం! అది బానిసత్వంకాదు మనిద్ద
ఒకరిమీదగల అభిమానంతో మరొకరు
కొనే అడ్జస్ట్‌మెంటు...ఆత్మార్పణ ప్రేమక
ఏమంటారు?" అంది కౌముది దృఢ
ఈవిడ చదువు "కొన్న" యువతికాదని
పోయింది నాస్తిక్ రావుకు .... ఆమె
ప్రాయాలూ మరీ మరీ నచ్చాయి....

"యస్ కరెక్ట్? మీలాటి సహచరి వు
నా జీవితంలో నిజంగా కౌముదే!" అనా
నవ్వుతూ. "వెళదాం పదండి! కింద మన
వాళ్ళ చర్చలు కూడా ఆస్తికత—సహజ మార్గాల మీద హోరాహోరీ జరుగుతుంటాయి!" అంది కౌముది నవ్వుతూ లేస్తూ.

"పెళ్ళి రిలిజియస్‌గా జరగటం నాకిష్టం లేదు. రిజిష్టర్ మేరేజ్ నాకిష్టం!" అన్నాడు నాస్తిక్‌రావు ఇంటికి వచ్చాక అమ్మ నాన్నలతో.

"ఎలాగో ఓలా పెళ్ళాడు చాలు! చక్కగా పాతికవేలు కట్నం ఇస్తామన్న వాళ్ళందర్నీ దేవుడిపేర్లసాకుతో చెడగొట్టావ్? నీ నాస్తిక వాదం, హేతువాదం తిక్కలతో ఈ జన్మకు నీకు పెళ్ళి అవుతుందో కాదోనని, ఆడపిల్ల పెళ్ళికంటే ఎక్కువగా దిగులుపడి చచ్చాం నేనూ, మీనాన్నగారూ! ఎలాగో ఆ కౌముది నచ్చిందన్నావ్! బతికిపోయాం! పెళ్ళంటూ చేసుకుంటే మా బాధ్యత తీరిపోతుంది!" అంది శ్రీ లక్షమ్మ విసిగిపోయి.

రిజష్టర్ మేరేజ్ చాలా సింపుల్‌గా జరిగినా....ఇరువేపుల బంధువులూ స్నేహితులూ పెద్ద మొత్తాలలో హాజరై, భూమాలు పెళ్ళంత హడావుడీ చేశారు నాస్తిక్‌రావు ఎంత గింజుకున్నా! ఫోటోలూ, గ్రూప్ ఫోటోలూ... ఏదీ వదల్లేదెవరూ! మొదటి రాత్రి కబుర్లూ, కాలక్షేపాలూ అయ్యాక.... "నీకు మగపిల్లలంటే ఇష్టమా? ఆడపిల్లలంటేనా?" అన్నాడు నాస్తిక్‌రావు కౌముదితో.

"ఎవరయినా నాకిష్టమే! కానీ మనకెవరు పుడతారన్నది పుట్టాకగదా తెలుస్తుంది?" అంది కౌముది నవ్వుతూ.

"నో! నో! అదేపిచ్చి! సైన్స్ ఎంత ముందంజవేసిందో తెలుసా? నేనీ పట్టున స్పెషలిస్ట్ దగ్గరకు వెళ్ళి నా "........" టెస్ట్ చేయించుకొస్తాను! నాలో ఆడ జీవకణాలున్నాయో మగజీవకణాలున్నాయో .... రెండూ సమపాళ్ళలో వున్నాయో తేలిపోతుంది....దాన్నిబట్టే మనకు పుట్టబోయే పిల్లలు...." నాస్తిక్ మాటలకు అడ్డొస్తూ కౌముది సిగ్గుతో చెవులు మూసుకుంది. "బాబోయ్! ప్లీజ్! మీ హేతువాదం ఆపండి! కొన్ని తియ్యటి వూహలు లోపలదాగి వుంటేనే హాయిగా వుంటుంది. మనకు పుట్టబోయే బిడ్డ లెవరో....వాళ్ళరంగు, రుచి.... వాసన....అవేవీ ఈక్వేషన్‌తో తెలియకుండా వుంటేనే బావుంటుంది. పొట్టచీల్చినట్లు అన్నీ తెలిసిపోతే .... ఇక వూహలేమిటి నా మొహం!"

"ఆల్‌రైట్! నీ ఆనందాన్నెందుకు కాదనాలి! నా ప్రయత్నం విత్‌డ్రా చేసుకొంటున్నాను!" అన్నాడు నాస్తిక్ నవ్వుతూ!

ఏమైనా నాస్తిక్‌రావులో పర్ఫెక్షన్ వుంది. దృఢమైనమనసు. ఆత్మవిశ్వాసం.తనునమ్మిన సిద్ధాంతాన్ని చెప్పటం ...ఆచరించటం.... గెలుపైనా,ఓటమి అయినా దృఢంగా స్వీకరించటం అతగాడి గొప్పగుణాలని తెల్సుకుంది కౌముది. కాపురానికి వచ్చాక....నాస్తిక్‌రావు మెయిన్‌టెయిన్ చేస్తున్న "హోం లైబ్రరీ" అంతా చదివింది కౌముది. గోదావరి నాస్తిక సాహిత్యం అంతావుంది. హేతువాదానికి, నాస్తికవాదానికి సంబంధించిన వివిధ భాషానువాదాల పుస్తకాలు అన్నీ వున్నాయి. అన్నీ చదివింది. ప్రతిపుస్తకంలో చెప్పేది ఒకటే. భాష, భావం తేడాగా!

బలహీనమైన మనసులకే దేవుడు. అతీత శక్తులు అన్న భయము వాటికి లొంగిపోవటమూను! మనసు దృఢంగా వుండాలి! ప్రవర్తన నిర్మలంగా, నిష్కల్మషంగా వుండాలి. అందుకుగాను నీతి, నియమం, ఋజువర్తన, సద్భావన, త్యాగనిరతి, పట్టుదల, ఓర్పు....వుండాలి. వుండి తీరాలి.

శ్రీ లక్షమ్మ అత్తయ్యగారి, గోపాలరావు మామయ్యగారి వేదాంత గ్రంథాలన్నీ పరిశీలించింది. గీత టీకాతాత్పర్య సహితంగా చదివింది. వాటి సారాంశమూ అంతా ఇదే! "నీతి నియమం, సత్యం అహింస, శౌచం, దయ, ఋజువర్తన, నీవు చేసే పనిపట్ల పట్టుదల గౌరవమూ. ఆత్మార్పణ...దృఢమైన మనస్సు....ఇవన్నీ "దేవుణ్ణి" చూడటానికి చేరటానికీ మార్గాలు" అంటాయా పుస్తకాలన్నీ! ఇక తన అమ్మ నాన్నగార్ల "సహజ మార్గం" గ్రంథాలన్నీతనెప్పుడో చదివేసింది. వాటిల్లోనూ ఇదే! కాబట్టి "మానవత్వం" నిరూపించుకోవటానికి 'ఫండమెంటల్'గా వుండాల్సిన లక్షణాలు "అవి" అని తేలిపోయింది. అయితే "ఆస్తికత, దేవుడు" అని కొందరంటారు."నాస్తికత హేతువాదం" అని మరికొందరంటారు "సహజ మార్గం" అని మరొకళ్ళంటారు.

"దేవుడు నెత్తిమీద మొట్టినప్పుడు.... అన్ని తిక్కలూ ఎగిరిపోయి దేవుణ్ని గురించిన ఆలోచన వస్తుందే కౌముదీ! వీడికి! జీవితంలో ఎన్నో అనుభవాల పాఠాలు నేర్చుకున్నప్పుడు....ఈ "సైన్స్"కు అందని




దేదో.... దేవుడో, దివ్యశక్తో ఏదో ఉం న్న జ్ఞానం కలుగుతుంది! బహుశా మ ప్ఫ ఐదేళ్ళు దాటాకా, నలభై ఏళ్ళు వచ్చా ... ప్రతి మనిషిలో దైవజిజ్ఞాస మొదలౌ ంది తప్పనిసరిగా.... అప్పుడుగానీ "శాంతి" న్న దేమిటి? అదెలా వస్తుంది? అన్న ప్ర లు రావు ... ఇలాటి వాళ్ళకి" .... అందో జు శ్రీలక్ష్మమ్మ కోడలితో. అక్కడే ఏద పని చూచుకుంటున్న నాస్తిక్‌రావు ఎగిరి ప డు. "ఆ వయసురాగానే వయసుమీద పో తోందన్న భయమూ, తమలో శక్తి తగ్గి పోయిందన్న ఇన్‌ఫీరియారిటీ కాం క్స్ ఏర్పడతాయి కొందరిలో అమ్మ ఆ కొందరూ అప్పుడు దేవుడు దేవుడ టూ దేవుళ్ళాడుతారు! నాపోటి దృఢమైన స్తిక వాడుడు కాదు!" అన్నాడు కోపంగా.

"ఏ మొహం! నీఇష్టం వచ్చినట్లన !" అంది తల్లి విసుగ్గా.

నాస్తిక్‌రావు కాలేజిలో కూడా లాల మధ్య నాస్తికత హేతువాదం గురించి మో షనల్‌గా స్పీచ్ ఇస్తుంటాడు. రీజ ంగ్స్ చెబుతుంటాడు. అతగాడిచ్చే రీజ ంగ్స్ ఎమోషనల్ స్పీచ్.... కుర్రాళ్ళకి, కుర్ర లెక్చరర్స్‌కీ చాలామందికి నచ్చు ంది. (ముసలి లెక్చరర్స్ కొందరు విస ్కం టారు!) ఇప్పుడు చాలామంది క ేజీలో "నాస్తికమతం" పుచ్చేసుకున్నారుక ాను! (ఓ కుర్రది "నీకు పెళ్ళైందని లుసు. అయినాసరే.... నిన్ను పెళ్లాడి" నాస్తి తతో" నా శరీరం-మనసు పునీతం చేసుకుం ాను!" అని వెంటపడింది కూడాను! అపి నొది లించు కొనేనరికి నాస్తిక్‌రావు తే ప్రాణం తోకకొచ్చింది!)

"దేవుడిగుళ్ళకు మనం వెళ్ళకు డదు!" మొదటి రూల్పు!

"మన పెళ్ళాలు, పిల్లలు ళ్ళాలని ఏడిస్తేనో?" అన్నారు కొందరు ముందు చూపు రకాలు.

"వాళ్ళకి బావిసలై, వాళ్ళ సెంటి మెంట్సుకి తలవొంచిగాక. గుళ్ళ శిల్ప కళ చూడ్డానికి వెళ్ళాలి! గర్భగుడిలో వెళితే, అక్కడి విగ్రహాన్ని దేవుడిగా క, ఆ విగ్రహం ఎత్తు, అవయవా ఏయే కొలతలో — ఏ పద్ధతిలో చె ్కా రో మాత్రమే పరిశీలించాలి. ర్భగుడి కప్పుకేసిచూస్తూ, ఆ కప్పు ఏయేకొ ాలలో, (అవేవో శ్రీచక్రాలూ, గీచక్రాలూ అనుకో కుండా!) ఏ కొలతల్లో వున్నాయో "జామెట్రికల్"గా ఏయే విధంగా అమర్చారు? అని పరిశీలించాలి. కొబ్బరికాయ కొట్టవలసివస్తే, దేవుడికిగాక, తియ్యటి కొబ్బరినీళ్ళ కోసం జాగ్రత్తగా కొట్టి గ్లాసులోకి నీళ్ళు వంపుకొని తాగి, తియ్యటి పచ్చికొబ్బరి తినాలి! పచ్చికొబ్బరి, కొబ్బరి నీళ్ళలో విటమిన్స్ వున్నాయి.... అవి సంపూర్ణాహారం కిందికి వస్తాయి!" అన్నారింకా కొందరు మరికాస్త ముందుకుపోయి....

సీతారామారావులు, "సి. ఎస్. రావులుగా" మారారు, మధుసూదనాలూ, ముకుందాలూ, చలపతిరావులూ, సుబ్బారావులూ కూడా పొడి అక్షరాల్లోకి పేర్లు కుదించేసుకున్నారు.... "అనిల్‌కుమార్" అంటే నిప్పా? అంటే అగ్నిదేవుడా? వాడి కొడుకా? "సునిల్" అంటే ఎవరు? సురేష్, రమేష్, నతీష్, ఇవి దేవుడి పేర్లేనా? వ్యుత్పత్తి అర్థాలుగాక మరే దేనా హేతువాదం అర్థం తీయటానికి వీలుందా?

"సీత" పిచ్చిపేరు! "లక్ష్మి" ఛీ....ఛీ "రాజేశ్వరి" వూహూఁ పలకట్కాడదు! రామారావు తిక్కపేరు! కృష్ణారావు....దగాపేరు! ఈశ్వరరావు.... డౌన్ డౌన్! దేవుళ్ళు తప్ప దేశంలో మనుషులే లేనట్లు దరిద్రప్పేర్లు వంశ పారంపర్యాలుగా .... మన మూఢత్వానికి చిహ్నంగా పాతుకపోయాయి దేశంలో! కొత్తపేర్లు కొత్త శకం రావాలి? ఇలాటి చర్చలు, నిర్ణయాలూ కాలేజి అంతా అలుముకు పోయాయి, ఓ విధంగా "నాస్తిక్ వేవ్" "న్యూవేవ్"లా వుంది! నాస్తిక్‌రావంటే స్టూడెంట్సుకీ, కుర్రకారు లెక్చరర్స్‌కీ తగని వర్షిప్!

కౌముదికి మొదట బేబీ పుట్టింది. ఏం పేరు పెడతాడోనని ఇరువేపుల పెద్దలు ఆతురతగా ఎదురుచూశారు. బేబీ నల్లటి జుత్తు, చక్కటి నల్లనికళ్ల .... చూచి చూచి "కుముదిని" అన్నాడు నాస్తికరావు. 'కుముదం' నల్లకలువ.... స్త్రీలింగ ప్రత్యయంగానో.... అదేదో తెలుగుమాస్టార్లకు వదలాల్సిన సమస్య...."కుముదిని" అనేస్తాను! అన్నాడు పైగా. ఏదో ఒకటిలే! అన్నారంతా! "బేబీ!" అంటారు ఇద్దరూ సింపుల్‌గా! బేబీ అంటే పంచప్రాణాలు నాస్తిక్‌కు.... బేబీకి మూడోఏడు నిండాక బాబు పుట్టాడు. బాబుకి "రాజా" అని పేరు పెట్టేశాడు.... "రాజ్యాలేవి?" అంది కౌముది నవ్వుతూ.

"నాస్తిక రాజ్యాలే! వాదాలే!" అన్నాడు నాస్తిక్‌రావు నవ్వుతూ.

"పెరిగాక బుద్ధులను బట్టి దొంగ రాజాగానో మంచి రాజాగానో.... స్థిరపడ్తాడు!" అంది కౌముది.

స్కూటర్ మీద కూర్చోబెట్టుక కూతుర్ని తిప్పుతాడు, బాబుని తిప్పుతాడు. వాళ్లుపడి పోకుండా స్కూటర్‌కు ఎప్పుడంటే అప్పుడు అటాచ్ చేసుకొనే ఓ తీగిలబుట్ట ప్రత్యేకం కంపెనీకి ఆర్డరిచ్చి మరీ చేయించాడు.

"ఈ ప్రేమంతా భగవత్ప్రేరణకాదూ? వూళ్ళోవాళ్ళ పిల్లల్ని తిప్పలేదేం ఇలా?

వాళ్ళెవరి కోసమూ ఇంత ప్రత్యేకత శ్రద్ధ కనబరచలేదేం? దీనికి నీహేతువాదమేమిటో నాస్తికా?" అంది శ్రీ లక్షమ్మ ఓసారి నవ్వుతూ.

"వూరుకో అమ్మా! భగవతుండేమిటి మళ్ళీ? నాకొడుకు, నాకూతురు నాకు ముద్దు!" అన్నాడు నాస్తిక్‌రావు.

"అదే! ఆముద్దే! ఆప్రేమే! ఎక్కణ్ణుంచి వచ్చిందీ అంటున్నాను?" అందావిడ రెట్టిస్తూ....

"అది....అది...." ఏదో చెప్పబోతున్న నాస్తిక్‌రావును .... అత్తగారి వెనక్కాలేచి నిల్చుని, రెండుచేతులూ జోడించిన కౌముది "హేతువాదం, సైన్స్ అంటూ పెద్దవాళ్ళ ముందు చెప్పకూడని ఈక్వేషన్స్ చెప్పకండి బాబోయ్! పెద్దావిడ మీకు పిచ్చిపట్టిందని బేజారై పోతారు పాపం!" అన్నట్లు సైగ చేసింది. పైగా కౌముది కళ్ళలోకూడా "ఏం చెప్పినా ఎవరి బిడ్డలమీద వారికి అపరిమితమైన ప్రేమ వుంటుంది. ఆ ప్రేమక్కారణం, నాస్తిక, హేతువాదాలు, సైన్స్ ఏవీకావు. కానేకావు!" అనికూడా చదివాడు నాస్తిక్.

"అదేనోయ్ నాస్తిక శిఖామణీ! సృష్టి ధర్మం, సృష్టి విచిత్రం! నీ వాదాలన్నీ అక్కడి వరకూవచ్చి ఆగిపోయాయి. వేదాంతమూ అక్కడే ఆగి, ఆతర్వాత ఓ దివ్య శక్తి వుందని దానికి ఆత్మార్పణ చేసుకోవాలని చెబుతోంది! అక్కడవరకూ వచ్చి ఆగిపోయిన నీకూ, నీ వాదబ్రహ్మలకూ ఆ తర్వాతది తెలీదు! రావి విత్తనం చూశావూ! ఆవగింజంత వుంటుంది లోపల! అదెలా మొలకెత్తుతుందో, ఏయే పరిస్థితులు చెట్టవటానికి దోహదం చేస్తాయో నీ సైన్స్ చెబుతుంది! కానీ ఆ విత్తనంలోనే శాఖోపశాఖలుగా విస్తరిల్లే రావిచెట్టు లేదామఱ్ఱిచెట్టుఅవ్యక్తంగా వుండటాన్ని నీవాదాలేవి నిరూపించగలవు?" అన్నారు అప్పుడే అక్కడికి వచ్చిన గోపాలరావుగారు నవ్వుతూ. నాస్తిక్‌రావు ఏదో చెప్పబోయేంతలో పెద్దాయన అడ్డుతగిలి "శ్రీలక్ష్మీ! ఈ కుర్రకారుకి ఈ ఎమోషన్ అంతా "ఏజ్" వయసు మహత్యం! నా ఒకనాటి దేవుడు-హీరో "అడ్మైరర్" కొంచెం స్నేహితుడూ అయిన గుడిపాటి వెంకటచలం కంటే నాస్తికవాదులూ, హేతువాదులూ వ్యూహావాదులూ, ఆవేశపరులూ ఎవరున్నారు? ఎందరున్నారు? ఆయనగారిప్పుడున్నది రమణాశ్రమంలో. భగవాన్ భావనాలోకంలో!" అన్నారు గోపాలరావుగారు నవ్వుతూ.

ఒళ్ళు మండుకొచ్చింది నాస్తిక్‌రావుకు అప్పుడప్పుడూ ఇలా తన అమ్మ, నాన్నగారూ వచ్చి తమ దగ్గర నెల, రెణ్ణెల్లు వుండటం, పిల్లలతో సరదాగా గడపటం, తనకు హాయిగానేవుందిగానీ, ఇలాటి ఆస్తిక వాదనలతో కౌముది మనసు చెడగొడ్తున్నారేమో నని భయంగావుంది! ఈమధ్య ప్రతి సారీ "దేవుడి దయవల్ల పిల్లలు బాగా పెరగాలి! బాగా చదువురావాలి! భగవంతుడి దయవల్ల మంచి పేరు తెచ్చుకోవాలి!" అంటోంది తరచూ! అలాటప్పుడు కోప్పడతాడు "భగవంతుడేంచేస్తాడు కౌముదీ! కృషి పట్టుదల క్రమశిక్షణ వుండాలి!" అనేస్తాడు. కౌముది పక పకా నవ్వేస్తుంది. "అలాగే అంటాలెండి యికమీద! 'హేతువాదం' దయవల్ల మా పిల్లలిద్దరూ బాగా చదవాలి. నాస్తికవాదం పుణ్యాన మంచి మార్కులు రావాలి! సైంటిఫిక్ రీజన్స్, సైంటిఫిక్ రియలైజేషన్స్ కృషివల్ల పిల్లలిద్దరూ మంచి పేరు తెచ్చుకోవాలి. ఉత్తములుగా మారాలి!"

నాస్తిక్‌కు కూడా నవ్వొస్తుందిగానీ మింగేస్తాడు.

అలా హాయిగా సాగిపోతున్న సంసారంలో గత నాలుగు మాసాలక్రితం....ఓ సంఘటన జరిగింది. మూడేళ్ళబాబు ముద్దుముద్దుగా మాట్లాడ్తున్నాడు. "నాన్నాలూ! నాన్నాలూ!" అంటూ ఒకటే కబుర్లు చెబుతుంటాడు. నాస్తిక్ ఈజీచైర్‌లో పడుకుంటే పండెలమీద కూర్చుని తండ్రిని అనుకరిస్తూ పేపరుమీద బోర్లాపడుకుని పిచ్చి భాషలో చదివేస్తుంటాడు పేపరు! ఆరోజు మధ్యాహ్నం బాబుకు హఠాత్తుగా బాగా జ్వరం వచ్చేసింది. శ్రీలక్షమ్మ గోపాలరావుగార్లు వూరికెళ్ళిపోయి వారం రోజులే అయ్యింది. పెద్దవాళ్ళెవరూ లేరు ఇంట్లో! జ్వరంలో బాబు పిడికెళ్ళు బిగబట్టడం, పళ్ళు కొరుక్కోవటం ఫిట్స్‌లాగా స్పృహతప్పటం చేస్తున్నాడు. బేజారెత్తిపోయిన కౌముది, పక్కింటి వాళ్ళ ఫోన్‌లో, కాలేజికి ఫోన్ చేసింది నాస్తిక్‌రావుకు! స్కూటర్‌మీద హుటాహుటీ వచ్చేశాడు నాస్తిక్‌రావు గాభరాగా! ఇద్దరూ బేబీ స్కూలునుంచొస్తే స్తుండమని పక్కింటివారికి చెప్పి, హాస్పిటల్‌కు వెళ్ళారు. ప్రైవేట్ నర్సింగ్ హోం కావటంవల్ల డాక్టర్ వెంటనే అటెండయ్యాడు బాబు కేస్‌కు! ఆ టెంపరేచర్ లక్షణాలూ అన్నీ చూచి డాక్టర్‌కూడా కొంచెం గాభరా పడ్డట్టే తెలిసిపోయింది నాస్తిక్, కౌముది ఇద్దరికీ. ఓ రోజంతా నర్సింగ్ హోంలోనే వుంచటం మంచిదన్నాడు డాక్టర్. "కాస్సేపు మీరు లోపలికి రావొద్దు" అని ఇద్దర్నీ రూం బయటే వుంచి, నర్స్‌తో లోపలికి తీసికెళ్ళిపోయారు బాబుని.

కౌముదికి దుఃఖం పొంగుకు వచ్చింది. నాస్తిక్‌రావు కూడా బేజారై పోయాడు.

"నాన్నాలూ! నాన్నాలూ" అంటూ కబుర్లు చెబుతూ బుల్లి బుల్లి చేతులతో తనకి "టా! టా!" చెప్పే బాబు ప్రతి విషయంలో తనని అనుకరించే బాబు....ఏమౌతుందో ఛ....ఛ ఏమీకాదు. డాక్టరున్నాడు. మందులున్నాయి. సైన్స్ చాలా ముందంజ వేసింది. ఇలాటి జబ్బు లో లెక్కకాదు! ఆ మటుకు తను పిల్లలిద్దరికీ సంవత్సరం వెళ్ళేలోగానే ఆంటీ పోలియో....ట్రిపుల్ ఇంజక్షన్స్ వగైరాలన్నీ చేయించేశాడు....

"చిన్నవాళ్ళు ఇలాటివి అనుభవం లేదల్లే వుంది" అందో పెద్ద ముత్తైదువ ఇద్దరికీ దగ్గరసావస్తూ. ఆవిడ కూతురికి ఇక్కడే కాన్పు అయి, అడ్మిట్ అయివుందిట కౌముదికి ధైర్యం చెప్పింది. నాస్తిక్‌రావునూ భయపడ వద్దంది. "పిల్లాడికి నయమైపోతుంది లేమ్మా! పోనీ! తిరపతి వెంకన్నకు మొక్కుకోండి. పిల్లాడి తల నీలాలు ఇస్తామని" అంది భక్తిగా చేతులు జోడించి.

"షాక్" తిన్నట్లు అరిచాడు నాస్తిక్ ఇంగ్లీషులో కౌముదితో "డోంట్! డోంట్ బీ సిల్లీ కౌముదీ! బీ-బోల్డ్!" అని. ఆ ముత్తైదువకు అదేం అర్థంకాలేదు. మెల్లగా వెళ్ళిపోయింది. మళ్ళీ అన్నాడు నాస్తిక్ కౌముదితో "తాత్కాలికంగా వచ్చే ఇలాటి చిన్న చిన్న కష్టాలప్పుడే మనం ధైర్యంగా వుండాలి కౌముదీ! ఇప్పుడే మన మైండ్స్ వీక్ అయ్యేదికూడా! దేవుడి సెంటిమెంటు తగిలించేస్తారిలాటప్పుడే! మనం ధైర్యంగా దృఢంగా వుండాలి? సిల్లీ సెంటిమెంట్సుకి ఆస్కారం, అవకాశం ఇవ్వకూడదు. డాక్టర్ ....మందులు సమయంలో ట్రీట్‌మెంటు జరగాలి గానీ, మొక్కులు కాదు!" అన్నాడు కటువుగా. కౌముది ఏమీ మాట్లాడలేదు.